# విశాఖలో విస్తరిస్తోన్న ఏసీటీ ఫైబర్నెట్ సేవలు

విశాఖపట్నం (వి.వి): ఎంతో ప్రాముఖ్యం సంతరించుకున్న విశాఖలో ఏసీటీ ఫైబర్నెట్ సేవలు విస్తరిస్తున్నామని ఏసీటీ గ్రూప్ సీఈఓ బాల మల్లాడి అన్నారు. మంగళవారం 40 ఎంబీపీఎస్ ప్లాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఇంటర్నెట్ అందిస్తున్న ప్రాంతాల్లో విశాఖ నాలుగో పట్టణం అవుతుందని గ్రూప్ లెవల్‌లో చూస్తే ఏడవ పట్టణం అవుతుందని చెప్పారు. ఏపీలో నెల్లూరు, ఏలూరు, వైజాగ్ వంటి నగరాల్లో బాధ్యత గలిగిన ఎంఎస్ఓగా ఏసీటీ సంస్థ పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఏసీటీ ఫైబర్నెట్‌లు ప్రారంభించడం ద్వారా అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వైజాగ్‌కు తీసుకువస్తున్నామని తెలిపారు. దీని ద్వారా అపరిమితమైన వేగం, అత్యంత సమర్ధవంతమైన బ్రాడ్‌బాండ్ పరిపాలన అందుబాటులోకి తీసుకురాగలుగుతామని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.